క్లుప్తంగా

లయన్స్ సేవలు అభినందనీయం



జరజాపు రంగారావు దంపతులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ నాయకులు

దెందులూరు: పట్టణంలో లయన్స్ సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ సీనియర్ నాయకుడు, రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత వీవీ రమణమూర్తి, లయన్స్ క్లబ్ డైరెక్టర్, ఎఎంసీ విద్యా సంస్థల అధినేత చుక్కా అవినాష్ అన్నారు. సోమవారం నూతన అధ్యక్షుడు జరజాపు రంగారావు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. లయన్స్ క్లబ్ నిబంధనలను, సేవాకార్యక్రమాలను, షెడ్యూల్‌ను వివరించారు. కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ మంత్రికి అభినందనలు



కార్మిక శాఖమంత్రికి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేస్తున్న గౌడశెట్టిబలిజ సంఘం నాయకులు

ఉంగుటూరు: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రాపురం నుంచి అమరావతి వెళుతూ మార్గమధ్యలో ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఆగారు. ఆయన్ను ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే చేబ్రోలు గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర ప్రతిమను బహుకరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శీలం పల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మారిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలబోయిన కిషోర్, సహాయ కార్యదర్శి దొంగల లక్ష్మీ నారాయణరాజు, కోశాధికారి కట్టా వెంకట్, కముజు గంగాధరరావు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల అందజేత



పండ్లు అందజేస్తున్న కోర్ ఆఫీసర్ సువర్ణ భాయి, సంఘస్తులు

దెందులూరు: సాల్వేషన్ ఆర్మీ కరుణ సమాజం సోమవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గౌడవీధిలో అనారోగ్యంగా ఉన్న సంఘస్తులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో దెందులూరు కోర్ ఆఫీసర్ కే సువర్ణ భాయి, సంఘస్తులు కుమారి, రమణ, జ్యోతి, సోనీ, కే నాగమణి, సరస్వతమ్మ పాల్గొన్నారు.

అండర్‌పాస్‌ను వీడని వర్షపు నీరు



దెందులూరు- అలుగులగూడెం వద్ద అండర్‌పాస్‌లో వర్షం నీరు

దెందులూరు: దెందులూరు- అలుగులగూడెం అండర్‌పాస్‌లో వర్షపునీటి బెడద.. ప్రయాణీకులకు వీడటం లేదు. దాదాపు 5,6 మండలాల ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అండర్‌పాస్ నిర్మించారే తప్ప భవిష్యత్ అవసరాలు గుర్తెరిగి పైన రక్షణ ఏర్పాట్లు చేయలేదు. దీంతో ప్రతి రోజూ అండర్ పాస్‌లో నుంచి వెళ్లే వృద్ధులు, చిన్నారులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారులు జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కార ఏర్పాట్లు చేపట్టాలని కోరుతున్నారు.

ఉన్నత పాఠశాలలో బ్లీచింగ్ పనులు



మేధినరావుపాలెం ఉన్నత పాఠశాలలో బ్లీచింగ్ పనులు చేస్తున్న దృశ్యం

దెందులూరు: విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మేధినరావుపాలెం ఉన్నత పాఠశాలలో గ్రౌండ్, కిచెన్ షెడ్, బాత్‌రూమ్స్, తరగతి గదుల బయట బ్లీచింగ్ చల్లిస్తున్నామని మేధినరావుపాలెం గ్రామ సర్పంచ్ ఎస్.దుర్గా కుమారి రాజు అన్నారు. సోమవారం వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పనులను చేయించారు. పనులను గ్రామ కార్యదర్శి సామ్యూల్ పరిశీలించారు.

సంక్షేమ, అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

నిడమర్రు: వైఎస్సార్ అంటే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు, వైఎస్ అభిమానులు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పెదనింద్రకొలనులో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, ఫీజు రీయింబర్స్‌మెంట్, 104, 108, ఆరోగ్య శ్రీ వంటి పథకాలతో ప్రజలకు మంచి చేశారన్నారు. ముందుగా గ్రామ కూడలిలోని వైఎస్ విగ్రహంకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైఎస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు చినమిల్లి శ్రీనువాసరావు, మాజీ సొసైటీ డైరెక్టర్ బెవర రాంబాబు, మాజీ ఎంపీటీసీ కొంచాడ గోవిందరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు అల్లాడ అబ్బులు, దాసరి సురేష్, విప్పర్తి మధు, గుర్రాల ఆంజనేయులు తదితరులున్నారు. బువ్వనపల్లిలో జరిగిన కార్యక్రమంలో గణపవరం మండల వైఎస్సార్ సీపీ బాధ్యులు పుప్పాల చిన బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం బువ్వనపల్లి వాసన్న-జగనన్న కాలనీలో జరిగిన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, సర్పంచ్ కిలారి రవిబాబు సత్యవతి తదితర నేతలు పాల్గొన్నారు.

ఉంగుటూరు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నారాయణపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పైడి అరుణ్‌కుమార్, ఎంపీటీసీ అరవెల్లి మహాలక్ష్మి దానయ్య, వార్డు మెంబర్లు అడపా శ్రీనివాసరావు, లావేటి వీరాచారి, మతుకుమల్లి శ్రీధర్, బొబ్బిలి శ్రీను, తాడిగడప వెంకటేశ్వరరావు, చాపల యేసు, వర్గాల నతానీలు, సేపాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు. చేబ్రోలులో ఎలిశెట్టి పాపారావు బాబ్జీ, కరణం బుజ్జి, ఆకుల రాజుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాయి లక్ష్మి, మనసల నాగమణి, సయ్యద్ షాజహాన్, ముత్తా బుజ్జి, ఆకుల మణికంఠ, కాలనీవాసులు మంగ, బాలరాజు, రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు. కైకరంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పార్టీ నేతలు పుప్పాల గోపి, కొరిపల్లి శ్రీను, నక్క శ్రీను, ఎంపీటీసీలు పంతులు వెంకన్న, పెద్ద అప్పన్న, గంజి రవి తదితరులు పాల్గొన్నారు. ఉంగుటూరులో జరిగిన జయంతి వేడుకల్లో ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, పార్టీ నేతలు దొంతంశెట్టి సత్యనారాయణ, పెనుగొండ బాలకృష్ణ, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, సందక రాంబాబు, భావన సూరిబాబు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.



భీమడోలు: వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఉంగుటూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నిడమర్రు: పెదనింద్రకొలనులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి

పేదల గుండెల్లో కొలువైన వైఎస్సార్

గణపవరం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడు, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో శాశ్వతంగా కొలువై ఉంటారని వైఎస్సార్‌సీపీ గణపవరం మండల బాధ్యుడు పుప్పాల చినబాబు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దండు రాము అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా గణపవరంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 15 ఏళ్లు దాటుతున్నా నేటికీ ఆయన జ్ఞాపకాలు పేదల మనస్సుల్లోంచి చెరిగిపోలేదన్నారు. వైఎస్సార్ ఆశయసాధనకు కృషి చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, సలాది రత్నకుమారి, పార్టీ నాయకులు పి.రవిరాజు, రొంగల శ్రీను, తెనాలి సునీల్, అడపా త్రినాథ్, పసుపులేటి నాగేశ్వరరావు, ఖాదర్‌ఖాన్, కూసంపూడి రామకృష్ణ, లచ్చిరెడ్డి నాని, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌కు నివాళులు

గణపవరం మండలం సరిపల్లెలో వైఎస్సార్ జయంతి సందర్భంగా బలహీన వర్గాల కాలనీవద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల సర్పంచ్‌ల ఛాంబర్ చైర్మన్ చనుమూరి దుర్గాభవాని, పార్టీనాయకులు చనుమూరి శివ, దగ్గు నాగేంద్ర, అల్లాడి రఘురామ్, తెనాలి సునీల్ తదితరులు పాల్గొన్నారు. కాశిపాడులో వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్ చిత్రపటానికి సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ జంపన పద్మావతి రమేష్‌రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు. వెంకట్రాజపురంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ మల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

భీమడోలు: ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్ జీవితం నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తి దాయకమని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఎంఎంపురం, సాయన్నపాలెం, పెదలింగంపాడు, అర్జావారిగూడెం, కురెళ్లగూడెం, కోడూరుపాడు తదితర గ్రామాలతో పాటు వాడవాడలా సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భీమడోలులో అపర భగీరథుడు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు వైఎస్సార్ పెద్ద పీట వేశారని, ఆయన ఆశయసాధనకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. ద్వారకాతిరుమల మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిలువూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో గుండుగొలనులో జగనన్న కాలనీ, ఇతర ప్రాంతాల వద్ద గల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసే పార్టీకి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గొటికల మురళీ, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, ఉపసర్పంచ్ ఇనపల సాయి, ఎంపీటీసీలు గొండు కృష్ణ చైతన్య, గంటా శ్రీనివాసరావు, నత్తా నాగిని, ఆల్తి గోపి, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు జహీర్, జిల్లా నాయకులు కందులపాటి అయ్యప్ప, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్, ఓగిరాల సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

భీమడోలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి ఏడుకొండలు, నాయకులు ఇంజేటి అచ్యుతం పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సొంతమని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గణపవరం: వైఎస్సార్ కాలనీలో వైఎస్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



గణపవరం: సరిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



భీమడోలు: అరుంధతి కాలనీ వద్ద వైఎస్సార్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల గుండెల్లో వైఎస్సార్ స్థానం సుస్థిరం

దెందులూరు: పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రజలందరీ మనస్సుల్లో డా.వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పీ.విజయ్‌బాబు, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్ అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చరిత్ర ఉన్నంత కాలం వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ ప్రభుదేవ, పెదవేగి ఎంపీపీ తాతా రమ్యశ్రీ, నాయకులు తాతా సత్యనారాయణ, గౌడ్ అన్నారు. దెందులూరులో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయం, పెద దళితపేట, అలుగులగూడెం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ మెచ్చిన నాయకుడిగా ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని పోకల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ తొత్తడి వేదకుమారి తెలిపారు. యువత ఉపాధితో పాటు ఎక్కడ సమస్య ఉంటే ఆ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశారని ఎంపీటీసీలు తాళ్ళూరి నాగరాజు, తోట విజయకుమారి, సొసైటీ మాజీ చైర్మన్ కొలుసు గణపతిరావు, కట్టా ఏసుబాబు అన్నారు. సంక్షేమ ప్రధాత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాస్ అన్నారు. జయంతి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తొత్తడి కృష్ణ, రాము, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ పండు, ఆనంద్, కార్యకర్తలు ఉన్నారు. పోతునూరులో గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్, నున్నా ఆశీర్వాదం, బుద్దా అర్జున, బీశెట్టి నూకరాజు, మాజీ సొసైటీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్ కుమార్, ఎంపీటీసీ సున్నా నరేష్, జిల్లా కార్యదర్శి సున్నా ఫణీ, డీబీఆర్ కే చౌదరి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్నా ఆశీర్వాదం, బుద్దా అర్జున, బీశెట్టి నూకరాజు, మండల ఉపాధ్యక్షుడు తలారి రామకృష్ణ, బత్రాజు సత్యనారాయణ పాల్గొన్నారు.



అప్పనవీడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పెదపాడు మండల కన్వీనర్



దెందులూరు మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్, నాయకులు



దెందులూరు లైబ్రరీ సెంటరులో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సొసైటీ మాజీ చైర్మన్ కొలుసు గణపతిరావు

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

పెదపాడు: మండలంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పనవీడులో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే పెదపాడులో గ్రామంలో పెదపాడు సొసైటీ మాజీ త్రిమెన్ కమిటీ సభ్యుడు అక్కినేని రాజశేఖర్ సీనియర్ నాయకుడు గారపాటి బాస్కరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, వరప్రసాద్, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, జంగం ఏలియా స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సత్యవోలు గ్రామంలో స్థానిక నాయకులు వైకుంఠపు ధనంజయ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో టీచర్లు నిమగ్నం

భీమడోలు: పూళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంజూరు చేసిన నేపథ్యంలో జూనియర్ ఇంటర్‌లో విద్యార్థులను నమోదు చేసుకునే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. ఈ పాఠశాలను ప్లస్ టుగా మార్పు చేస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎంఈసీ, సీఈసీ కోర్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ కళాశాలలో చేరే విద్యార్థులకు సబ్జెక్టులు బోధించేందుకు అర్హత గల టీచర్లను డెప్యూటేషన్‌పై నియమించారు. ఈ నేపథ్యంలో సోమవారం సంబంధిత పాఠశాలకు చెందిన అధ్యాపకులు విల్సన్, ఉపాధ్యాయులు జి.మో హన్ పదో తరగతి పాఠశాలలో చదివి పాసైన విద్యార్థినీ విద్యార్థుల ఇంటింటికీ వెళ్లారు. అన్నేవారిగూడెం, సాయన్నపాలెం తదితర గ్రామాల్లో ఉపాధ్యాయ బృందం ఇళ్లకు వెళ్లి వారికి ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వివరించారు. ఇప్పటికే ఇతర ప్రైవేటు పాఠశాలలో చేరేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులను గుర్తించి పాఠశాలలోని ఇంటర్‌లో చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించారు. వారినుంచి అంగీకార పత్రాలను స్వీకరించారు.



ఇంటర్‌లో విద్యార్థినిని చేర్పించేందుకు తల్లిదండ్రులను ఒప్పించిన ఉపాధ్యాయులు విల్సన్, జి.మోహన్

ప్రమాదాల నివారణకు శాశ్వత డిజైన్లు రూపొందించండి

దెందులూరు: ప్రమాదాల నివారణకు శాశ్వత డిజైన్లు రూపొందించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేషనల్ హైవే సేఫ్టీ అధికారులకు సూచించారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు మండలాల పరిధిలో జాతీయ రహదారిపై ప్రజల ప్రాణాలకు సంకటంగా మారిన అవకతవక డిజైన్లకు శాశ్వత పరిష్కారం చూపేలా డిజైన్లు రూపొందించాలన్నారు. నేషనల్ హైవేపై అవసరమైన చోట్ల సర్వీస్ రోడ్లు, కల్వర్టులు, అండర్‌పాస్‌లు లేకపోవడం, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎంతో మంది ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెప్పామని ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం సాయంత్రం దుగ్గిరాలలోని హైవేపై నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు ప్రాంతాలను పరిశీలించారు. త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే సేఫ్టీకి చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ హైవే అధికారులతో మాట్లాడుతున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దెందులూరులో పెట్రోల్ బంకు ప్రారంభం

దెందులూరు: దెందులూరులో ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకు విజయవాడ సేల్స్ హెడ్ మేనేజర్ అనిల్ కుమార్, ఆర్.శేఖర్ పవన్‌కుమార్, సుధాకరరావు తెలిపారు. సోమవారం దెందులూరులో కొడాలి వాసుకు చెందిన శ్రీ వరసిద్ధి పెట్రోలు బంకును దెందులూరు ఎమ్మెల్యే సతీమణి చింతమనేని రాధమ్మ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మారెడ్డి మాధవరావు, క్లస్టర్ ఇన్‌చార్జి గారపాటి కొండయ్యచౌదరి, నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపంగి వేణుగోపాల్ తిలక్, మోహన్, నున్నా లక్ష్మణ్, మొటపర్తి రాంబాబు, తదితరులు ఉన్నారు.



పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో అధికారులు

ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

గణపవరం: ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు జూలై నెలాఖరు వరకూ ఇంటర్ బోర్డు గడువు పొడిగించినట్లు గణపవరం ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీనివాసగౌడ్ తెలిపారు. ఇప్పటికే గడువును ఒకసారి పొడిగించగా, రెండో పర్యాయంగా ఈనెల 31వ తేదీ వరకూ గడువు పొడిగిస్తూ ఇంటర్‌బోర్డు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇంటర్‌లో చేరాలనుకునే వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కాలేజిలో సంప్రదించాలని ఆయన సూచించారు.

సమస్యలపై మంత్రికి వినతి

దెందులూరు: దెందులూరు నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతమని నియోజకవర్గంలో శాఖాపరమైన అభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ దెందులూరు మండల అధ్యక్షుడు బుజ్జిగోపాల్ అన్నారు. సోమవారం రాజమండ్రిలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ,మండల అధ్యక్షుడు బుజ్జి గోపాల్ కలిసి నియోజకవర్గంలోని సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు, జనాభా, గ్రామ శివారు ప్రాంతాలు, సమస్యలను వివరించారు.

నేడు గోపన్నపాలెంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన

దెందులూరు: గోపన్నపాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం విద్యుత్ బిల్లుల చెల్లింపు, యాప్‌ల వాడకంపై విద్యుత్ శాఖ అవగాహన సమావేశం నిర్వహిస్తుందని గోపన్నపాలెం ట్రాన్స్‌కో లైన్‌మెన్ రామకృష్ణ తెలిపారు. పంచాయతీ శివారు ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ అవగాహన సమావేశానికి హాజరుకావాలన్నారు. అనంతరం విద్యుత్ బిల్లులు కట్టించుకోవడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.